సూర్య
నేటి దినపత్రిక
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 30 జనవరి 2024 | పేజీలు 8


తహశీల్దార్ శ్రీనివాసులు


ఆర్డీవో శ్రీనివాసులు


బాధ్యతలు చేపట్టనున్న కలెక్టర్ శ్రీనివాసులు

# శ్రీనివాస త్రయం

- ఒకే పేరుతో ముగ్గురు ఉన్నతాధికారులు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా కేంద్రంలో శ్రీనివాస త్రయం ఉన్నతాధికారుల పాలన సాగనుంది. ఒకే పేరుతో ముగ్గురు కీలక అధికారులు నంద్యాల జిల్లా కేంద్రంలో పని చేయనున్నారు. ఇప్పటికే ఇద్దరు ఉన్నతాధికారులు పని చేస్తుండగా మరి కొద్దిరోజుల్లో మరో జిల్లా ఉన్నతాధికారి నంద్యాలలో బాధ్యతలు స్వీకరించనున్నారు. నంద్యాల జిల్లా కలెక్టర్‌గా ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. నంద్యాల ఆర్డీవోగా శ్రీనివాసులు విధులు నిర్వహిస్తున్నారు. నంద్యాల తహశీల్దార్‌గా శ్రీనివాసులు బాధ్యతలను నిర్వహిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నంద్యాల తహశీల్దార్ శ్రీనివాసులు బదిలీ కానున్నారు. ఆర్డీవో శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టి మూడేళ్ళు కాకపోవడంతో మిగతా 2లో

# రాష్ట్రంలో బీజేపీదే రాజ్యం

- చంద్రబాబు, జగన్, పవన్ బీజేపీ బానిసలు
- బీజేపీ అంటే బాబు, జగన్, పవన్
- ఏపీకి తీరని ద్రోహం చేసిన బీజేపీకి మద్దతు ఇస్తున్నారు
- వైఎస్సార్, జగన్ పాలనకు ఆకాశానికి పాతాళానికి తేడా
- కల్తీ మద్యంతో ఏపీలో అన్ని రాష్ట్రాలకంటే 25 శాతం మరణాలు అధికం
- ఏపీలో మద్యం విక్రయాలపై కాగ్, విజిలెన్స్, సిఐడి విచారణ ఎక్కడా?
- ప్రత్యేక హోదా, రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం
- ప్రతి కార్యకర్త ఒక సైన్యమై ప్రజల్లోకి వెళ్లాలి
- అప్పులు పెరిగినా అభివృద్ధి శూన్యం
- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వై.ఎస్.షర్మిల

**కర్నూలు క్రైమ్/ మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి ఒక ఎమ్మెల్యే, ఒక ఎంపీ లేకున్నా రాజ్యమేలుతుందని, విభజన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, నిధులు, ఇవ్వకుండా మోసం చేసిన బీజేపీకి వైసీపీ, తెలుగుదేశం పార్టీలు తొత్తులుగా మారాయని, మిగతా 2లో




చంద్రబాబునాయుడుతో చర్చిస్తున్న కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి

# సాగునీటి ప్రాజెక్టులు ఇవ్వండి చాలు

- చంద్రబాబుకు కోట్ల విజ్ఞప్తి
- ఖచ్చితంగా చేస్తానని హామీ

**కర్నూలు, సూర్యప్రతినిధి:** రాయలసీమ అభివృద్ధికి పరిశ్రమల కంటే వ్యవసాయ ప్రాజెక్టులే కీలకమని మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుతో అన్నారు. ఆయన సోమవారం పత్తికొండలో చంద్రబాబును కలిసి తుంగభద్ర జలాల ఆధారంగా వేదవతి, గుండ్రేవుల, ఆర్‌డీఎస్, ఎల్లెల్సీ పైప్‌లైన్ నిర్మాణానికి సంబంధించిన ప్రాజెక్టులను ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే చేపట్టి త్వరిగతిన పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2019లో తాను పార్టీలో చేరిన సమయంలో ఇదే షరతులను ముందు ఉంచగా జీవో నెంబర్ 76, 77, 153, 154 లను విడుదల చేసి సుమారు రూ.7,300కోట్ల నిధుల విడుదలకు అంగీకారం తెలిపినట్లు గుర్తు చేశారు. ఇందులో ఎల్లెల్సీ మిగతా 2లో

## అక్రమార్కుల కబంధహస్తాల్లో ...

# పునరావాస స్థలాలు



- నకలు పట్టాలతో అక్రమ వసూళ్లు
- నిజమైన లబ్ధిదారుల కంట్లో కారం
- ఓ రెవెన్యూ అధికారి బంధువు చేతివాటం
- ప్రజాప్రతినిధికి కాకమ్మ కబుర్లు... మభ్యపెట్టే మాటలు
- నిరుపేదలను కోర్టులకు ఈడుస్తున్న కోవర్టులు
- పదుల సంఖ్యలో కబ్జాకు గురి అయిన స్థలాలు
- 15 ఏళ్లుగా సమస్యకు దొరకని పరిష్కారం
- స్పందనకు వెళ్లినా స్పందించడం కష్టమే

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** 2009 వరదల్లో సర్వం కోల్పోయిన వరదబాదితుల పుణరావాస స్థలాలు అక్రమార్కుల కబందహస్తాల్లో కూరుకుపోతున్నాయి.. నకలు పట్టాలతో ఓరెవిన్యూ శాఖలో పనిచేసిన అధికారి బందువు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్టు ఆగ్రామంలో చర్చానీయంశంగా మారింది.. నిజమైన అబ్ధిదారుల కంట్లో కారంకొట్టి ఎవరి బలం ఉంటే వారు ఆక్రమించుకోవడం పరపాటిగా మార్చుకున్నారు.. అధికార పార్టీ ప్రజా ప్రతినిధికి మభ్యపెట్టే మాటలు చెబుతూ .. మిగతా 2లో

1న జిల్లా ఆర్యవైశ్య సంఘం

## ప్రమాణ స్వీకారం

7లో

రాజకీయ ఒత్తిళ్లతో

## ఎస్ఐ ఆకస్మిక బదిలీ

7లో

## కర్నూలు డిఐజి బదిలీ

8లో

## భగవంతుని కృప, ప్రజల ఆశీస్సులతోనే

# నియోజకవర్గ అభివృద్ధి

ఆర్థికమంత్రి బుగ్గన



- బేతంచెర్ల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- రూ.351 కోట్లతో వాటర్ గ్రిడ్ పథకం ఏరియేటర్ ప్రారంభం
- సమావేశంలో భావోద్వేగానికి గురైన ఆర్థిక మంత్రి బుగ్గన
- రూ.2.50 కోట్లతో బిల్వ స్వర్గం గుహలు ప్రారంభం

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** భగవంతుని కృప ప్రజల ఆశీస్సులు, ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సహాయ సహకారం వల్లనే డోన్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమైందని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. సోమవారం 32 కి.మీ గోరుకల్లు రిజర్వాయర్ మిగతా 6లో

సూర్య
మంగళవారం | 30 జనవరి 2024

# రాష్ట్రంలో బీజేపీదే రాజ్యం

(మొదటిపేజీ తరువాయి)

జగన్, చంద్రబాబులు బానిసలుగా మారిపోయారని, బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని, ఏపీకి ప్రత్యేక హోదా, హామీలు అమలు కావాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల పేర్కొన్నారు. సోమవారం కర్నూలు నగరంలో జరిగిన ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆమె హాజరయ్యారు. నంద్యాల చెక్‌పోస్టు నుంచి సీ క్యాంపు, రాజ్‌విహార్, ఇందిరాగాంధీ నగర్, వెంకటరమణకాలనీ కప్పలనగర్ తనీష్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల డీసీసీల అధ్యక్షులు కె.బాబురావు, లక్ష్మినరసింహయాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో పరిస్థితులు చాలా ఘోరంగా ఉన్నాయని అందుకే వైఎస్సార్ బిడ్డగా కాంగ్రెస్‌లో చేరి మీ ముందుకు వచ్చానన్నారు. రాష్ట్ర ప్రజలు బీజేపీకి అధికారం ఇవ్వాలని అనుకోలేదని, అయితే గతంలో చంద్రబాబు, ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి ఇద్దరు బీజేపీ బానిసలుగా మారడంతో ప్రజల నిర్ణయానికి గౌరవం లేకుండా పోయిందని విమర్శించారు. ఏపీలో బీజేపీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ గెలువకపోయినా ఆ పార్టీనే రాష్ట్రాన్ని పాలిస్తుందని విమర్శించారు. మతోన్మాదంతో మతాల మధ్య చిచ్చుపెట్టి చలిమంట కాచుకుంటున్న బీజేపీకి ఈ రెండు పార్టీలు ఎందుకు మద్ధతు ఇస్తున్నాయో సమాధానం చెప్పాలన్నారు. ప్రత్యేక హోదా పది సంవత్సరాలు కావాలని పార్లమెంటులో చెప్పిన బీజేపీ ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. గతంలో చంద్రబాబు ప్రత్యేక హోదా వద్దని ఒకసారి, పోరాడితే కేసులు పెట్టారని, జగన్ ప్రతిపక్ష హోదాలో చంద్రబాబును విస్మరించి దీక్షలు చేసి అధికారంలోకి వచ్చాక దాని ఊసే మరచిపోయారని, ఒక్కరోజైనా హోదా కోసం పోరాటం చేశారా అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకుండా విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేసిన బీజేపీకి ఊడిగం చేస్తున్నారని విమర్శించారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వై.ఎస్.షర్మిల

23మంది ఎంపీలు, 6మంది రాజ్యసభ సభ్యులుండ రాష్ట్రానికి ఏం లాభమని, మీకు ఆ పదవులు ఎందుకని ప్రశ్నించారు. ప్రత్యేక హోదాతో పెట్టుబడి, ఇక్కడి యువతకు ఉపాధి, ఉద్యోగాలు వస్తాయని,రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఒకరేమో ఏపీ రాజధాని త్రీడీలో చూపిస్తారని, మరొకరేమో మూడు రాజధానులు అంటారని, పదేళ్లలో ఒక్క రాజధాని అయినా ఏర్పాటు చేశారా అని నిలదీశారు. కర్నూలుకు న్యాయరాజధాని అని హామీ ఇచ్చిన సీఎం వైఎస్.జగన్ ఆ హామీని ...లో 19లక్షలమంది నిరుద్యోగులు ఉన్నారని, జగన్ ప్రభుత్వంలో జాబ్ క్యాలెండర్, నోటిఫికేషన్ విడుదల చేయలేదని, ఇదేనా వైఎస్సార్ పాలన అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తున్నారని అది అయ్యేదేనా అని, ఏపీ బిడ్డలు గ్రూప్-1 ఉద్యోగాలు చేయడానికి అర్హులు కాదా అని ప్రశ్నించారు. జిల్లాలో వైఎస్సార్ ప్రభుత్వంలో హంద్రీనీవా పనులు 90శాతం, గాలేరు-నగరి పనులు 50శాతం పూర్తి చేస్తే టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదని, ఇదేనా రాష్ట్రాభివృద్ధి అని ప్రశ్నించారు. వైఎస్సార్ పాలన స్వర్ణయుగమని, ఆయన పాలనకు జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఆకాశానికి, పాతాళానికి ఉన్న తేడా ఉందని ప్రశ్నించారు. ఏపీలో అభివృద్ధి ఏమో గాని అప్పులు పెరిగాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కల్తీ మద్యం యద్ధేచ్ఛగా అమ్ముతున్నారని, ఈ మద్యంతో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మరణాల సంఖ్య 25శాతం అదనంగా పెరిగాయని ఆరోపించారు. బూమ్- బూమ్ బ్రాండ్ ఏపీలో దొరుకుతుందని, రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ తేలకపోయినా మద్యం బ్రాండ్లలో మాత్రం తెచ్చారని విమర్శలు గుప్పించారు. ప్రపంచంలో, దేశంలో అంతా డిజిటల్ పేమెంట్స్ ఉంటే ఏపీ మద్యం షాపుల్లో మాత్రం డిజిటల్ పేమెంట్స్ లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మద్యం విక్రయాలపై విజిలెన్స్ పర్యవేక్షణ, అడిటింగ్ లేకపోవడం దారుణమన్నారు. ఏపీ మద్యం విక్రయాలపై సీబీఐ, కాగ్ విచారణ ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో వైసీపీ, టీడీపీ ఓట్లు వేసి వృధా అయ్యాయని, ఈ పార్టీలకు ఓట్లు వేసే బదులు బీజేపీకి వేస్తే సరిపోతుంది కాదా అని ఎద్దేవా చేశారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైన్యంగా మారి ప్రజల్లోకి వెళ్లి ఈ విషయాలను వివరించాలని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తెచ్చుకొని రాజన్న రాజ్యం, ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్‌మస్తాన్ వలి, ఏఐసీసీ నాయకులు రామచంద్ర రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గిడుగు రుద్రరాజు, సుధాకర్‌బాబు, శైలజనాథ్, మాజీ మంత్రులు రఘువీరారెడ్డి, మూలింటి మారెప్ప, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్ణారెడ్డి, జిల్లా నాయకులు బతుకన్న, మధుయాదవ్, కొత్తపేట మున్నా, చంద్రశేఖర్, జిలానిబాష, జాకీర్‌బాష, ఖాజా, దాదాగాంధీ, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విల్లు ఎక్కుపెట్టిన దృశ్యం



కరచాలనం చేసేందుకు ఎగబడుతున్న కార్యకర్తలు

# సాగునీటి ప్రాజెక్టులు ఇవ్వండి చాలు

(మొదటిపేజీ తరువాయి)

పైప్‌లైన్ నిర్మాణానికి రూ.1,300కోట్లు, గుండ్రేవుల జలాశయం నిర్మాణానికి రూ.2,890కోట్లు, వేదవతి ఎత్తిపోతల పథకానికి రూ.1,942కోట్లు, రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ కుడికాలువ నిర్మాణానికి రూ.1,980కోట్లు విడుదల చేసేందుకు అంగీకరించారని, అయితే ఆ తర్వాత ఏర్పడిన వైఎస్ జగన్ నాయకత్వంలోని ప్రభుత్వం ఆయా జీవోలను రద్దు చేసి ప్రాజెక్టులను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో జరిగే ఎన్నికల్లో మరోమారు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని, ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే అత్యంత ప్రధాన ప్రాజెక్టులుగా వీటిని గుర్తించి తిరిగి జీవోలు జారీ చేసి ప్రాజెక్టు పనులను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన చంద్రబాబునాయుడు తాను మంజూరు చేసిన నాలుగు ప్రాజెక్టుల నిర్మాణం బాధ్యత తనదేనని, ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేసి కర్నూలు జిల్లాలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో ప్రతి ఎకరాకు సాగునీటిని అందించడమే లక్ష్యంగా పనిచేద్దామని చంద్రబాబు భరోసా ఇచ్చినట్లు కోట్ల తెలిపారు. రైతులంతా ఏకమై ప్రాజెక్టుల కోసం తెలుగుదేశం పార్టీని ఏకపక్షంగా గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : డీఎస్పీ



చట్టాలపై గిరిజకులను అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, ఎస్సీ , ఎస్టీల రక్షణ కోసం తయారు చేసిన అట్రాసిటి చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐ నాగభూషన్‌లు అన్నారు. సోమవారం సిఐడి అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు సంజయ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని బైర్లూటి చెంచుగూడెంలో గిరిజన ఆశ్రమ పాఠశాల, గూడెం ప్రజలకు సిఐడి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ, సిఐలు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన తరగతులకు చెందిన షెడ్యూలు జాతి ప్రజలకు హక్కులు , వారి రక్షణకు ప్రత్యేక చట్టాలను రాజ్యాంగంలో కల్పించడం జరిగిందన్నారు. వాటిపై అవగాహన లేకపోవడం వల్ల వాటిని సద్వినియోగం చేసుకోవడం లేదని, ప్రతి ఒక్కరు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసులను సంప్రదించాలని, న్యాయం చేసేందుకు సిద్దంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ రేఖామణి, ఎస్టీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం యేసు యాదవ్, గ్రామ సర్పంచ్ గురువమ్మ, సిఐడి ఇన్‌స్పెక్టర్ నగేష్ బాబు, సబ్ ఇన్‌స్పెక్టర్ బందె సాహెబ్ , సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీనివాస త్రయం
## - ఒకే పేరుతో ముగ్గురు ఉన్నతాధికారులు

(మొదటిపేజీ తరువాయి)

ఆయన బదిలీ ఉండకపోవచ్చు. ఒకటి రెండు రోజుల్లో జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు నంద్యాలలో బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన బాధ్యతలు చేపడితే ఒకే పేరుతో జిల్లా కేంద్రంలో ముగ్గురు శ్రీనివాసులు ఉన్నతాధికారులుగా పాలనలో భాగస్వామ్యులు కానున్నారు.

## అక్రమార్కుల కబంధహస్తాల్లో...
# పునరావాస స్థలాలు

(మొదటిపేజీ తరువాయి)

అపద్దాలను అద్దం పట్టినట్లు కూర్చడం..
ఆదే నిజమని నమ్మడంతో అక్రమార్కులది ఆడిందేఆట.. పాడిందే పాటగా మారింది.. ఇలా కబ్జాచేసి.. నకలు పట్టాలపై పేర్లుమార్చేసి విక్రయాలు చేసుకుని అబ్ధిదారులనే మోసం చెయ్యడం కాక పట్టాకో 10 వేల రూపాయలు.. కోర్టు ఖర్చులకింద మరో 50 వేల రూపాయలు దోచుకుంటూ ఆదాయాన్ని మూడుపూలు ఆరుకాయలుగా మార్చుకున్నారు.. నందవరం మండలం నాగలదిన్నె గ్రామంలో 2009 వదరల కారణంగా నిరాశ్రయులైన వరద బాధితులకు అందించిన పట్టాలు నిజమైనవి కాకుండా నకలు అందించడంతో దౌర్జన్యపరుల ఇష్టారాజ్యమైంది. ఆ గ్రామంలో నాడు కులాల వారిగా విభజించి రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ అధికారులు జాబితాను రూపొంది సంబధించిన పట్టాల నెంబర్లతో ఆన్‌లైన్ రూపకల్ప చేసి ఉంచారు. అయిన కూడా అక్రమార్కులదే అందివేసిన చేయిగా మారింది. మోసపోయిన లబ్ధిదారుల మిదనే అక్రమార్కులు కేసు వేసి వేధిస్తున్నారు. అంతటితో ఆగక వారికివున్న నేరచరిత్రను గుర్తు చేసి మరి బెదిరింపులకు బరితెగిస్తున్నారు. స్థానికంగా న్యాయం జరగదని తెలుసుకున్న నిజమైన లబ్ధిదారులు జిల్లా అధికారుల చెంతన న్యాయం జరిగేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమానికి కాళ్లు అరిగేలా తిరిగిన ఏ ఒక్క అధికారి కూడా చలించడం లేదు. దీంతో ముఖ్యమంత్రి జగన్ ఆశయసాధనతో పేదలకు న్యాయం కంటే అన్యాయమే చేయడం అధికారులు కూడా పెట్టుకున్నారా అనే మిమాంసలో నాగలదిన్నె వరద బాధితులు ఉన్నారు.

**★ అక్రమాలు ఇలా.. వరద బాధితులు ఢీలా**

నందవరం మండలం నాగలదిన్నె పునరావస కాలనీలో 2011 ఏడాదిలో అప్పటి తహశీల్దార్ 85 ఏకరాల పొలాన్ని కొనుచేసిన ప్రభుత్వ ఆదేశాల మేరకు 1955 పట్టాలను రూపకల్పన చేశారు. అందులో 1686 పట్టాల నకలను వరద బాధితులను అందించారు. మరో 399 పట్టాలను ఇంకా అందించాల్సివుంది. 15 ఏళ్లు గడిచిపోయాయి. ప్రభుత్వాలు మారాయి.. పాలకులు మారారు.. వరద బాధితుల తలరాతలు మారడం లేదు. ఇందులో 500పైచిలుకు ఇళ్లను కూడా గృహా నిర్మాణ శాఖ నిర్మించి ఇచ్చించి. సగానికి సగం ఇళ్లు కొందరి అక్రమార్కుల చెప్పచేతుల్లో వున్నాయి. కులాల వారిగా వారికి పట్టాలు వున్న ఇతర కులాల స్థలాల్లోకి సందిట్లో సడేమీయాల చచ్చుకొని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు.

**★ అక్రమార్కులే అక్రమ కేసులు**

నకలు పట్టాలు కావడం.. పట్టాలపై వున్న పేర్లను అలా చెరిపేసి అక్రమించుకునే వారి పేర్లు వ్రాసుకోవడమేకాక నిజమైన లబ్ధిదారుల పైనే కేసులు పెట్టడం అక్కడ జరుగుతున్న తంతు. పునరావస కాలనీల్లో రహదారి సమీపంలోవున్న పట్టాలకు లక్షల్లో ధర పలుకుతుండడంతో దౌర్జన్య పరులకు అమాయకులపై మరింతా ఎక్కువ అయింది. ఈ నకల పట్టాలు చరిపేసి మరో నకలు తయారు చేసి అందిస్తున్న వ్యక్తికి కాసుల వర్షం కురుస్తుంది. న్యాయస్థానాలకు అక్రమార్కులే చేరి నిజమైన లబ్ధిదారులను నిలువున ముంచేస్తుంనందుకు ఆ సూత్రదారికి మరో 50 వేల రూపాయలు ఇచ్చుకోవాల్సిందేనటా.

**★ సూత్రదారి సైతం బెదిరింపులు**

నాగలదిన్నె పునరావస పట్టాల్లో గోల్ మాల్ గోవిందం చేస్తున్న ఆ సూత్రదారి నకల పట్టాలపై పేర్లు మార్చినంత చందంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో పన్నులు చెల్లించుకోవడం అంతా సులువు అనుకున్నారేమో. ఏకంగా గ్రామ పంచాయతీ అధికారులను పన్ను చెల్లిస్తాం కట్టించుకొని రసీదు ఇవ్వాల్సిందేనని హుకం జారీ చేస్తున్నారంట ఆ సూత్రదారి వెంట ఎవరూ వున్నారన్నది అంతు పట్టడం లేదు. అంతటితో ఆగక ఆ సూత్రదారి గ్రామంలో యువతకు వల వేసి స్థలాలు కేటాయిస్తానని, పట్టాలు ఇస్తానని ఏ సమస్య వచ్చిన తానే చూసుకుంటానని చెప్పడం చూస్తుంటే ఇంకా ఎంత మంది వరద బాధితులు లబోదిబోమనాలో అంతు పట్టడం లేదు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు



**పెద్దకడుబూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో ఆరో సెంటర్ నందు అంగన్వాడీలు సోమవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు గౌరవాధ్యక్షులు తిక్కన్న,సిపిఎం పార్టీ నాయకులు పరమేష్ మాట్లాడుతూ 42 రోజులు పాటు అంగన్వాడి వర్కర్స్ చేసిన నిరసన ధర్నాల ఫలితమే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి అంగన్వాడి వర్కర్స్ కు డిమాండ్లను పెంచుతానని మాట ఇవ్వడం జరిగిందని వారు తెలియజేశారు. అంతే కాకుండా రిటైర్మెంట్ అయిన తర్వాత కూడా 1 లక్ష 20 వేలు, ఆయాలకు 60 వేలు,నాణ్యమైనటువంటి సరుకులు పెండింగ్‌లో ఉన్న కూరగాయల బిల్లులు, 42 రోజులు వేతనాలు, అలాగే పెండింగ్ ఉన్న వేతనాలును ఉచితంగా అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హామీ ఇవ్వడంతో సంబరాలును జరుపుకోవడం జరిగిందని వారు తెలియజేశారు. అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను వైసీపీ ప్రభుత్వం నెరవేరుస్తామని హామీ ఇవ్వడంతో ఇటివలే నిరవధిక సమ్మెను విరమించి విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తిక్కన్న, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్,అంగన్వాడీ సంఘం నాయకురాలు జయమ్మ,చిట్టెమ్మ, సుకన్య, అంగన్వాడీ కార్యకర్తలు,వివిధ గ్రామాల నుండి ఆయాలు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్రా యాత్రకు వెళ్లి వ్యక్తి మృతి



మృతి చెందిన చాంద్ బాషు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణం నుంచి ఉమ్రా యాత్రకు వెళ్లిన చాగలమర్రి పట్టణానికి చెందిన జంగాలపల్లె చాంద్‌బాష (58) మృతి చెందాడు. చాగలమర్రికి చెందిన చాంద్‌భాష, అతని భార్య మాబుచాన్లు చాగలమర్రి, కడప జిల్లాలకు చెందిన మరో దాదాపు 25 మంది. కలిసి ఉమ్రా యాత్రకు ఆదివారం బయలు దేరారు. హైదరాబాదు నుంచి విమానంలో సౌదీ అరేబియాకు సోమవారం ఉదయం చేరుకున్నారు. అక్కడ మక్కా మసీదు దర్శించుకునేందుకి సిద్ధం అయ్యేందుకు రూమ్‌కు వెళ్లారు. రూమ్‌కు వెళ్లగానే గుండెపోటుకు గురై చాంద్‌భాష మృతి చెందాడు. భర్త మృతి చెందడ ంతో మాబుచాన్ కలత చెందింది. చాగలమర్రిలోని కుటుంబీకుల రోదన పలువురిని కలచి వేసింది. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
నంద్యాల రోడ్డు శాఖ, కర్నూలు జిల్లా, ఫోన్ నెం.:08518 289544
email: bm1243@unionbankofindia.com

అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2)/8(6)
దిగువ వారికి తేది: 12.01.2024
రుణగ్రస్తుడు: శ్రీ పట్టపర్ల శశికిరణ్ గౌడ్ తండ్రి పేరు: పి.క్రిష్ణయ్య గౌడ్,
చిరునామా 1: విల్లా నెం.128, ప్లాట్ నెం. 128, రిచ్‌మండ్ విల్లాస్, సన్‌సిటి రోడ్డు, హైదర్‌గూడ గ్రామం, హైదరాబాద్, తెలంగాణా - 500048. &
చిరునామా 2: నివాసం: ఇ.నెం. 304-3, బ్లిక్ సిలికాన్ రిడ్జ్ అపార్ట్‌మెంట్స్, హైదర్‌గూడ, అత్తాపూర్, రాజేంద్రనగర్, తెలంగాణా - 500048.
కో-ఆబ్లిగెంట్: శ్రీమతి పట్టపర్ల కవిత ఎస్ కె గౌడ్ భర్త పేరు: పి శశికిరణ్ గౌడ్,
చిరునామా 1: విల్లా నెం.128, ప్లాట్ నెం. 128, రిచ్‌మండ్ విల్లాస్, సన్‌సిటి రోడ్డు, హైదర్‌గూడ గ్రామం, హైదరాబాద్, తెలంగాణా - 500048. &
చిరునామా 2: నివాసం: ఇ.నెం. 304-3, బ్లిక్ సిలికాన్ రిడ్జ్ అపార్ట్‌మెంట్స్, హైదర్‌గూడ, అత్తాపూర్, రాజేంద్రనగర్, తెలంగాణా - 500048.
సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు బకాయి పడిన మొత్తాన్ని రాబట్టుకొనుటకు శ్రీ పి.శశికిరణ్ గౌడ్‌కి చెందిన ఆస్తి అమ్మకం.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నంద్యాల రోడ్డు శాఖ (12431) సెక్యూర్డ్ క్రెడిటార్ వారు నిర్దేశించిన సమయంలోగా బకాయిలను చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద 07-04-2021 తేదీ గల డిమాండ్ నోటీస్ జారీ చేశారు. నిర్దేశించిన కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6/8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి 05-08-2021న స్వాధీనం చేసుకున్నారు.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా, బ్యాంక్‌కు బకాయి పడిన మొత్తాన్ని మీరు చెల్లించలేదు. అందువలన ఈనోటీస్ అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ ఇ-వేలం విధానం ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా దిగువ తెలిపిన ఆస్తిని విక్రయించేందుకు మాకు తప్పని సరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేది, సమయం మరియు ఇ-వేలం నిర్వహించే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడును.
అందువలన, అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ లోగా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాన్ని తదుపరి వడ్డీ, బ్యాంక్‌కు అయిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు మీరు చెల్లిస్తే చట్టంలోని సెక్షన్ 13(8) లో నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి ఎటువంటి తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకొన వచ్చును.
ఆస్తి షెడ్యూలు: కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కర్నూలు సబ్ రిజిస్ట్రేషన్ అధికార పరిధిలో కర్నూలు జిల్లా దిన్నెదేవరపాడు గ్రామ పంచాయితి, ఎన్‌హెచ్ 7 (ఎన్‌హెచ్ 44) ప్రక్కన ఉన్న, దిన్నె దేవరపాడు గ్రామ సర్వే నెం. 132/1లో మొత్తం విస్తీర్ణం ఎ. 1.85 సెంట్లలో ప్లింత్ ఏరియా 90,000.0 చ.అ.లో నిర్మించిన అస్సెస్‌మెంట్ నెం. 1442, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ మరియు సెకండ్ ఫ్లోర్ కలిగి, డి.నెం.5-3-5 కలిగిన శ్రీ పి.శశికిరణ్ గౌడ్‌కి చెందిన భవనం యావత్తు. హద్దులు: తూర్పు : సర్వే నెం. 130/1 లో 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: సర్వే నెం. 130లోని అటవీ ప్రాంతం, ఉత్తరం: అదే సర్వే నెం.లోని ఎగ్రిక్యూటాంట్ భూమి, దక్షిణం: అదే సర్వే నెం.లోని ఎగ్రిక్యూటాంట్ భూమి.
ప్రదేశం: కర్నూలు
తేది: 12-01-2024
అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా



సీసీ రంగన్నను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా అని కిసాన్ మోర్చా నియోజకవర్గ ఇంచార్జ్ సిసి రంగన్న పేర్కొన్నారు సోమవారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో నూతనంగా కిషన్ మోర్చా ఇన్చార్జిగా ఎన్నికైన సీసీ రంగన్నకు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలవాలతో పూలమాలతో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు శంక రయ్య పార్టీ లీగల్ అడ్వకేట్ భాస్కర్ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం ఎంతో కష్టపడి పనిచేశారని రైతాంగ సమస్యల పట్ల ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. బిజెపి పార్టీ ఆయన సేవలను గుర్తించి నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించడం ఆనందదాయకమని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కిసాన్ మోర్చా నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్లాడుతూ రైతాంగ సమస్యల పట్ల నిరంతరం కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిలు సురేంద్ర గోరంట్ల తుగ్గలి మండలం అధ్యక్షులు లక్ష్మీ స్వామి బిజెపి నాయకులు బ్రహ్మయ్య చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల మహాధర్నాను జయప్రదం చేయండి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** రాష్ట్రంలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 31వతేదీన ఆంధ్ర ప్రదేశ్ క్రైస్తవ హక్కుల సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమానికి క్రైస్తవులందరూ తరలిరావాలని సమితి కన్వీనర్ కె.హవిలాన్‌బాబు, కో-కన్వీనర్లు ఎస్.జయకాంత్, కేజే విజయ్‌కుమార్‌లు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని హోటల్ మౌర్య ఇన్ వద్ద మహాధర్నా కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చట్టసభోల్ల మైనార్టీ క్రైస్తవులకు ప్రాధాన్యత కల్పించాల న్నారు. క్రైస్తవుల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు పులిజేకబ్, బాబు, గ్లోరీ ప్రకాష్, సుందరరాజు, డేవిడ్‌సుందర్ పాల్గొన్నారు.

# కళ్ళపట్ల జాగ్రత్తగా ఉండాలి



మాట్లాడుతున్న డీటీసీ శ్రీధర్‌శర్మ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** డ్రైవర్లు తమ కళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని డీటీసీ శ్రీధర్‌శర్మ, ఆర్టీవో రమేష్ అన్నారు. 35వ రోడ్డు భద్రత అవగాహన మాసంలో భాగంగా సోమవారం కర్నూలు లారీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 300మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు. అనంతరం కరపత్రాలు అందజేశారు.

# వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ



వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

**పాములపాడు, మేజర్ న్యూస్ :** ఎస్సై.అశోక్ సోమవారం రుద్రవరం జూటూరు గ్రామాల మధ్యన వాహనాలను తనిఖీ చేశారు. వాహన పత్రాలను పరిశీలించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్సై అశోక్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని,ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వాహనాల ధృవపత్రాలు ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన,మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. పోలీసు అధికారులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండ



నిత్యవసర సరుకులు అందిస్తున్న సంస్థ సభ్యులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** ప్యాపిలి పట్టణంలోని కిందిగేరిలో నివాసం ఉంటున్న హసీనా అనే నిరుపేద కుటుంబానికి స్థానికుల విజ్ఞప్తి మేరకు సోమవారం స్ఫూర్తి సేవా సంస్థ ఆధ్వర్యంలో 50కేజీల సోనా మసూరి బియ్యం ప్యాకెట్, రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సంస్థ సభ్యులు మధు, షాషా, రాము, అంజియాదవ్, ఉప్పర్లపల్లి భాస్కర్, లక్ష్మినారాయణలు పాల్గొన్నారు.

# బి.సి హాస్టళ్ల వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి.. ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలోని స్థానిక బాలుర సంక్షేమ వసతి గృహాన్ని ఎఐఎస్ఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు ఎస్. ఈరేష్ సోమవారం హాస్టల్లో సందర్శించారు. అనంతరం ఆయన మౌలిక వసతులపై అక్కడున్న విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్ సక్రమంగా తమ విధులను నిర్వహించడం లేదని వార్డెన్ పై ఆయన మండిపడ్డారు. అలాగే విద్యార్థులకు సరియైన వసతి కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాడని ఆయన ఆరోపించారు. అదేవిధంగా హాస్టల్ నందు తాగునీటి వసతి. మరుగుదొడ్లు పరిశుభ్రత. ట్యూబ్ లైట్లు సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్న వార్డెన్ మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. అంతే కాకుండా రాత్రి వేళలో విద్యార్థులు దోమలు బారిన పడి విష జ్వరాలతో బాధపడుతున్నప్పటికీ ఆయన ఏమాత్రం స్పందించడం లేదన్నారు. అలాగే బిల్డింగు పైకప్పు సిమెంట్ పెచ్చులు ఊడి విద్యార్థులపై పడిన ఆయన పట్టించుకోవడం లేదన్నారు. వార్డెన్ రోగాలు సాకు చూపి విధులకు డుమ్మా కొడుతున్నాడని. వారంలో ఒకరోజు మాత్రమే విధులకు హాజరవుతారని చెప్పారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనము పెట్టడం లేదని ఆయన అన్నారు. ఏది ఏమైనా హాస్టల్ వార్డెన్ పై జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు భాస్కర్. రవి రెడ్డి. పాల్గొన్నారు.



బిసి హస్టల్‌ను పరిశీలించిన ఎఐఎస్ఎఫ్ నాయకులు

# గడివేములలో ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్

**గడివేముల, మేజర్‌న్యూస్ః** గడివేముల మండల కేంద్రంలోని టీడీపీ పార్టీ కార్యాలంలో సోమారం మండల టీడీపీ కన్వీనర్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో స్టేట్ లేగర్ సెల్ సెక్రటరీ లాయర్ బాబు, ట్రైనర్ మధు సుధాకర్‌లు అన్ని గ్రామాల ఇంచార్జిలకు ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. యూనిట్, బూత్ ఇంచార్జిలు తమ విధులు ఎలా నిర్వహించాలో వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జిలు ఈశ్వర రెడ్డి, ఎస్‌ఏ ఫరూక్, వడ్డు లక్ష్మిదేవి, రమణారెడ్డి, చిందుకూరు సుదర్శన్ రెడ్డి, శ్రీనివాసులు, ఐటీడీపి బీవీఎన్ రాజు, బాబు, యువనాయకుడు గంజర్ల గణేష్ రెడ్డి, అన్ని గ్రామాల బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 30 | జనవరి 2024

# టీడీపీలోకి వలసల బాట

**టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు**

**నందికొట్కూరు, మిడ్తూరుమేజర్‌న్యూస్ :** నందికొట్కూరు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ఉన్న నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి స్వగృహంలో సోమవారం నం దికొట్కూరు పట్టణానికి చెందిన వైసిపి నాయకులు,కార్యకర్తలు భూపన శ్రీకాంత్, భూపన ప్రవీణ్, తిమ్మారెడ్డి, ఖాదర్, వేణుగోపాల్, పెద్దయ్య, సునీల్ వేణుగోపాల్ ,రాజు,అఖిల్, రియాజ్,రంగస్వామి,అశోక్,శ్రీను,ప్రకాష్,షేక్షా, మహబూబ్‌బాష,అజయ్, ఖలీల్, సులే మాన్,రాఘవేంద్ర,ప్రేమ్ దాసు, మాబాష,ముక్తార్, ఫయాజ్, అరుణ్, నవీన్, ఫరూక్, అబ్దుల్లా, కలాం,మహబూబ్, తదితరులు కెజిఎన్ ఖాదర్ ఆధ్వర్యంలో మండ్ర సమక్షంలో టిడిపిలో చేరి టిడిపి తీర్చుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాండ్ర శివానందరెడ్డి టిడిపి కండువా కప్పి వైసిపి నాయకులను కార్యకర్తలను టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాండ్రా మాట్లాడుతూ, వైసిపి నుండి టిడిపిలోకి వలసల బాట కొనసాగుతున్నదని, ఎన్నికల సమయానికి నియోజకవర్గం లోని వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఖాళీ కావడం ఖాయమని అన్నారు. అభివృద్ధి చేసే నాయకుడిని కోరు కుంటున్నారని, జగన్మోహన్ రెడ్డి అబద్ధపు మాటలను నమ్మి.. మోసపోయారు. ఇప్పుడు తమ ఓటు అనే ఆయుధంతో అభివృద్ధిని అందించే నాయకుడిని ఎన్నుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, జయసూర్య, టీడీపీ నాయకులు జమీల్ బాషా, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్‌లో నూతన కార్యాలయం ,పోలీస్ వెల్ఫేర్ షాపింగ్ కాంప్లెక్స్‌లు ప్రారంభం


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రేంజ్ డిఐజి

**బేతంచర్ల ,మేజర్ న్యూస్ :** బేతంచెర్ల పట్టణం లోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆహ్లాదకరంగా నూతనంగా నిర్మించిన ఇన్స్పెక్టర్ కార్యాలయంను ,సిబ్బంది విశ్రాంతి గదిని, అలాగే పోలీస్ క్వార్టర్స్ లో నూతనంగా నిర్మించిన పోలీస్ వెల్ఫేర్ షాపింగ్ కాంప్లెక్స్ లను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ , జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కర్నూల్ రేంజ్ డిఐజి ఎస్ సెంథిల్ కుమార్,నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వెంకటరాముడులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డోన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి,మున్సిపల్ చైర్మన్ సి హెచ్ చలం రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణ రెడ్డి,రాష్ట్ర వేర్ హౌస్ డైరెక్టర్ బాబురెడ్డి, బేతంచెర్ల సిఐ ప్రియతమ్ రెడ్డి,ఎస్సై శివ శంకర్ నాయక్, డోన్ సబ్ డివిజన్ సిఐల,ఎస్ఐ లు,ఉర్దూ అకాడమీ కమిటీ సభ్యులు ముర్తుజావలి,ఖాజా హుస్సేన్, బేతంచర్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ/వార్డ్ మహిళ సంరక్షణ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.


సంతకం చేస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన

## ప్రజాదరణ గల నాయకుడు చంద్రబాబునాయుడు

**కోడుమూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ గల నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొగ్గుల దస్తగిరి అన్నారు. ఆదివారం కోడుమూరు నియోజకవర్గం కర్నూల్ మండలంలోని సంతోష్ నగర్,గీతా ముఖర్జీనగర్, సమతానగర్ కాలనీలో సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ప్రియతమ నాయకుడు చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేశారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. వైయస్సార్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి ఉందని, ఐదేళ్ల కాలంలో పేద ప్రజల ఆస్తులను వైయస్సార్ పార్టీ నాయకులు దిగమింగి కడుపులు పెంచారని ఆయన విమర్శించారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులుసుధీర్ (బంటీ),



సీతన్న ,మహబూబ్ బాషా, అయ్యన్న, వెంకటేశ్వర్లు, అబ్రహం, సూరి, చాంద్, దేవరాజు, ప్రవీణ్ కుమార్ మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాట నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్


వైయస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పొదుపు అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి వైయస్ జగన్ నెరవేర్చారని, వైకాపా ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వం అని మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ అన్నారు. సోమవారం కుద్బా వీధి, పెద్దన్న వీది సచివాలయ పరిధిలో వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలను నిర్వహించారు. కుర్బా వీధి కార్యాలయ సచివాలయంలో పాల్గొన్న వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి అయ్యేందుకు అనేక పథకాలలో మహిళలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అన్నారు. మహిళల అభ్యున్నతి కోరుతూ కృషి చేస్తున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను,శాసనసభ్యులుగంగులనానిని మరొకసారి ఎన్నుకొని కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. వైయస్సార్ ఆసరా నాలుగో విడత ద్వారా కుద్భా వీధి సచివాలయానికి 71 పొదుపు సంఘాలకు 51.96 లక్షల రూపాయల వడ్డీ మాఫీ సొమ్మును జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సమాఖ్య ప్రెసిడెంట్, మెప్మా సిఎంఎం శోభ,సిఓలు సుబ్బయ్య, చంద్ర విద్యాసాగర్‌లు పాల్గొన్నారు.

## టీడీపీకే సంపూర్ణ మద్దతు

**– రాయలసీమ మాదిగ దండోరా అధ్యక్షుడు అనంతరత్నం**



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో రాయలసీమ మాదిగ దండోరా తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తుందన రాయలసీమ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు అనంతరత్నం మాదిగ తెలిపారు. సోమవారం రాయలసీమ మాదిగ దండోరా ఆధ్వర్యంలో తిరుగుబాటు మహా సభ నిర్వహించారు. నగరంలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహం నుంచి అంబేద్కర్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ ప్రధాని మోడీ కాలయాపన కమిటీలను పక్కన పెట్టి ఏబీసీడీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలన్నారు. రాష్ట్రంలో మాదిగలు టీడీపీ ప్రభుత్వానికి అండగా ఉంటారన్నారు. చంద్రబాబును ఏబీసీడీ వర్గీకరణకు పూర్తి మద్ధతు ఇచ్చారన్నారు. రాయలసీమ మాదిగ దండోరా నాయకులు కొమ్ముపాలెం శ్రీనివాసులు, సోమసుందరం, జేమ్స్, థరూర్‌జేమ్స్, ఎద్దుల త్యాగరాజు, బొరెల్లి వీరన్న, జోలాపురం బోరెడ్డి మోహన్ పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్రంలో అన్ని వర్గాలు అభ్యున్నతి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యం

- బీసీలకు పెద్దపీఠ వేసింది టీడీపీనే
- ఐదు సంవత్సరాలు తెరవెనుక ఉన్న ముఖ్యమంత్రి దేశంలోనే జగన్ ఒక్కడే
- వైసీపీపై ప్రజా తిరుగుబాటు మొదలైంది
- టీడీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరు
- బీసీ సభలో నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి, గౌరు వెంకటరెడ్డి, టీడీపీ అభ్యర్థి జయసూర్య


మాట్లాడుతున్న టీడీపీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్‌:** జూపాడుబంగ్లా మండల కేంద్రంలో టీడీపీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం జయహో బీసీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల టీడీపీ పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు టీడీపీ ఇంచార్జి గౌరు వెంకట రెడ్డి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జయసూర్య, టీడీపీ జిల్లా నాయకులు జిల్లెల్ల శ్రీరాములు, తిరుపాలులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని టీడీపీ నాయకులు,నంద్యాల పార్లమెంటు టీడీపీ ఇంఛార్జీ మాండ్ర శివానందరెడ్డి ,నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జీ గౌరు వెంకటరెడ్డి ప్రారంభించారు. మండల కేంంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. భారీ ర్యాలీతో జయహో బీసీ సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జయసూర్య జయహో బీసీ కార్యక్రమంలో బీసీలు శ్రీనివాస్ నాయుడు, మాజీ ఎంపీపీ మంజుల, శ్రీరాములు, తిరుపాలు, టీడీపీ అభ్యర్థి జయసూర్య, జనసేన పార్టీ ఇంచార్జి రవికుమార్‌లు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేసిందేకాని అందులో ఒక్క రూపాయి కూడా పెట్టకుండా పదవులు మాత్రమే ముట్టజెప్పిన ఘనత వైసీపీకే దక్కిందని కానీ తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుండి బీసీలకు అన్నివర్గాలకు అధిక ప్రాధాన్యత నిచ్చిందని సామాజికంగా, రాజకీయంగా పార్టీలో పదవులతో పాటు అభివృద్ధికి కూడా చేసిందని వారు అన్నారు. దేశంలోనే ప్రజల వద్దకు రాకుండా 5 సంవత్సరాల తెరవెనుక ఉన్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డినే నని అలాంటి ఈయన అర్జునుడితో పోల్చుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. అనంతరం జయహో బీసీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకట రెడ్డిలు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో అన్ని వర్గాలు అభ్యున్నతి చెందాలంటే ఒక్క మాజీ ముఖ్యమంత్రి టీడీపీ జాతీయ నాయకుడు చంద్రబాబుతోనే సాధ్యమని చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల పొత్తుతో ఆంధ్ర రాష్ట్రంలో జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపడం ఖాయమని వారన్నారు. బీసీలకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి అభివృద్ధి కూడా లేకుండా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఏమి అభివృద్ధి జరిగిందో ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించుకొని చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను తెలుసుకొని రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని కోరారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు చట్టసభల్లో 36శాతం రిజర్వేషన్ కల్పించడానికి పోరాడిన నాయకుడు చంద్రబాబునే అని అన్నారు. అంతేగాకుండా చుట్టుపక్కల ప్రాంతాల రైతులకు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుండి జూపాడుబంగ్లా 1-2 ఎత్తిపోతల ద్వారా సాగునీరు ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని వారు తెలిపారు. వైసీపీ పాలనలో ఏఒక్క ప్రాజెక్టు కూడా ప్రారంభించకుండా తెలుగుదేశం పార్టీలో పూర్తిచేసిన ప్రాజెక్టుల గురించి మేము చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏపని చేసినా బీసీల కోసమేనని బీసీలకు అత్యున్నత పదవులు ఇచ్చిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీనేనని వారు పేర్కొన్నారు. మాకు అన్ని మండలాలపై అవగాహన ఉందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏ ప్రాంతానికి సాగునీరు అవసరమో ఆ ప్రాంతానికి సాగునీరు అందించి సస్య శ్యామలం చేస్తామని వారు తెలిపారు. వైసీపీపై ప్రజా తిరుగుబాటు మొదలైందని ఇక టీడీపీ, జనసేన కలయికతో రాబోయే విజయాన్ని జగన్‌రెడ్డి కాదుకదా మరెవ్వరూ ఆపలేరని మాండ్ర, గౌరు వెంకటరెడ్డిలు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకుడు మోహన్‌రెడ్డి, గిరి ఈశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రవికాంత్ యాదవ్, క్రిష్ణయ్య యాదవ్, రాముడు, సుధాకర్, మాబు, గోరెసాహెబ్, రవియాదవ్, రమణారెడ్డి, గొల ఉసేనయ్య, పెద్దన్న, సర్పంచ్ బాలయ్య, మాజీ సర్పంచ్ రాణమ్మ, రవియాదవ్, రఘుయాదవ్, ఆయా గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నందికొట్కూరు టీడీపీ ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి

**టీడీపీ పార్టీ కండువా కప్పుకున్న వైసీపీ నాయకులు :** జూపాడుబంగ్లా మండలంలోని వైసీపీ పార్టీకి చెందిన జంగాల పెద్దన్న ఆయన అనుచరులు, గొల్ల ఉసేనయ్య ఆయన అనుచరులు జయహో బీసీ సభలో మాండ్ర, గౌరు ఆధ్వర్యంలో టీడీపీ కండువా కప్పుకొని తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# ప్రతి ఒక్కరు వైసిపి పీడితులే.. ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**రాష్ట్ర ప్రజలు జగన్‌రెడ్డికి ఓటు వేసే పరిస్థితుల్లో లేరు**
**డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి**


కార్యక్రమంలో పాల్గొన్న ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** చిన్న, పెద్ద, పేద, రైతు, నిరుద్యోగి, యువత ఒక్కరేమిటీ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతి ఒక్కరు వైయస్ఆర్ పార్టీ పీడితులేనని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డికి ఓటు వేసే పరిస్థితుల్లో లేరని డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. బాబుష్యూరిటీ....భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని సోమవారం ప్యాపిలి పట్టణంలోని 5వ వార్డు నందు పట్టణ టిడిపి అధ్యక్షుడు భూశెట్టి చిన్నసుంకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోన్ నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు కమతం కాటమయ్య, డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి ఆర్ఈ.రాఘవేంద్రలు ముఖ్య అతిధులుగా హజరైయ్యారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రకటించిన మేనిఫెస్టోను కరపత్రాల రూపంలో ప్రజలకు అందించి, టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్‌రెడ్డి రాష్ట్రంలో అమ్మే కల్తీ మద్యం వల్ల మందుబాబులు తీవ్ర అనారోగ్యాలకు గురౌతున్నారని, అలాగే రాష్ట్రంలోని యువత, మహిళలు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు ఇతర వర్గాల వారు సంతోషంగాలేరన్నారు. దీనికి కారణమైన సిఎం జగన్‌రెడ్డికి మరోసారి ఓటు వేసే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోవాలన్నా, యువతకు ఉపాధి అవకాశాలు కావాలన్నా, ప్రజలు సంతోషంగా జీవించాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, నారా చంద్రబాబునాయుడ ముఖ్యమంత్రిగా ఉండాలని, కావున త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకొని, రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మురళీకృష్ణగౌడ్, ప్యాపిలి మండల టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, నంద్యాల జిల్లా టిడిపి బీసిసెల్ అధికార ప్రతినిధి రామ్మోహన్‌యాదవ్, ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నియోజకవర్గ టిడిపి బీసిసెల్ కమిటీ నాయకులు నాగేంద్ర, నాయకులు గండికోట పెద్ద రామాంజినేయులు, చల్లా వీరా, మల్లికార్జున, మౌలాలీరెడ్డి, బాల్‌రెడ్డి, జిక్కిరెడ్డి రామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సిబిల్లి రాజు, బ్యాంకు శీను, మెలిగెరి సూరి, మద్దమ్మగారి శ్రీను, బసిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పుల్లయ్య, రజనీకాంత్‌రెడ్డి, జనసేన నాయకులు చంద్ర, మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ముంగిటకు స్వచ్ఛమైన శుద్ధనీరు


పూజా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, అధికారులు, సర్పంచ్‌లు

**డోన్, మేజర్‌న్యూస్ః** నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చడం కోసం, ఎన్నో దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాలలోని మారుమూల గ్రామాలలోని ప్రతి ముంగిటకు స్వచ్ఛమైన శుద్ధిచేయబడిన త్రాగునీటిని అందించడం జరుగుతుందని, ప్రజల కళ నేడు సాకారం కాబోతుందని ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలను సారం సోమవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి చల్ల పార్వతమ్మ, గ్రామాల వైకాపా నాయకులు, కార్యకర్తల నడుమ గ్రామాలలోకి మంచినీటి ట్యాంక్‌ల దగ్గర పూజలు నిర్వహించారు. అందులో భాగంగానే మండల పరిధిలోని సోమాపురం గ్రామంలో కామగానికుంట్ల పంచాయితీ సర్పంచ్ రాధమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, జడ్పిటిసి బద్దల రాజ్‌కుమార్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ టి.రామచంద్రుడులు పాల్గొన్నారు. అనంతరం వాటర్‌గ్రిడ్‌కు సంబంధించిన శిలాఫలాకాన్ని ప్రారంభించి పూజలు నిర్వహించి, గ్రామంలోకి నీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా నియోజకవర్గంలోని ప్రజలు త్రాగునీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు పడేవారని, బిందెడు నీటి కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి ఉండేదని, వేసవికాలంలో కిలోమీటర్లు మేర నడిచివెళ్ళి బోర్లు, బావుల వద్ద నీటిని తెచ్చుకొని జీవించేవారన్నారు. అయితే నేడు ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలు మంచినీటి కోసం పడుతున్న ఇబ్బందులను గమనించి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామిలో భాగంగా డోన్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్న మాటకు కట్టుబడి ఉండి అభివృద్ధిలో భాగంగానే మారుమూల గ్రామాలకు సైతం ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చి, శుద్ధమైన, సురక్షితమైన నీటిని విడుదల చేయడం ఒక్క బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికే దక్కిందని, ఆయనపై నియోజకవర్గ ప్రజలు ఉంచిన నమ్మకమే నేడు అభివృద్ధిలో డోన్ నియోజకవర్గం అభివృద్ధికే చిరునామాగా నిలిచిందన్నారు. కావున త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో మూడవసారి ముచ్చటగా బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకొని అభివృద్ధికి మరింత బాసటగా నిలవాలని ఆయన కోరారు. తిమ్మాపురం గ్రామ సర్పంచ్ సుంకులమ్మ, ఆవులదొడ్డి గ్రామ సర్పంచ్ మద్దిలేటి, ఎంపిటిసిలు, అధి కారులు, సోమాపురం, కామగానికుంట్ల గ్రామాల ప్రజలు, వైకాపా నాయకులు, కార్య కర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి

# గోస్పాడులో జయహో బీసీ..కార్యక్రమం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** గోస్పాడు మండల కేంద్రంలో జయహో బీసీ బహిరంగ సభను నిర్వహిం చారు. ఈసభలో ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీలకు ఎప్పుడు అండదండగా నిలిచింది టీడీపీనేని ఆనాడు బీసీలకు అండగా ఎన్‌టిఆర్ నేడు నారా చంద్రబాబు నాయుడు బీసీలను అక్కున చేర్చుకుని వారి హక్కుల కోసం పోరాటం చేశారని వ్యాఖ్యానించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నంచి బీసీలను మానసికంగా దెబ్బతీయడానికి వారిపై 26వేల కేసులు పెట్టడం నిజం కాదా అని నిలదీశారు. 70వేలకు పైగా బీసీ బ్యాక్‌లాక్ పోస్టులను భర్తీ చేయలేదని, 13 బీసీ భవనాలు, 1180 కమ్యూనిటీ హాళ్లు నిర్మాణాలను నిలిపివేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బీసీ సబ్‌ప్లాన్ కోసం టీడీపీ హ యాంలో రూ.3,06,075 కోట్లకు పైగా ఖర్చు చేసిందని కాని ప్రస్తుత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో రూ.76వేల కోట్ల సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించి బీసీలకు అన్యాయం చేశారని జగన్ బీసీ సోదరుల ఓట్లు దండుకోవడానికి అబద్ధపు హామీలను ఇచ్చి బీసీలంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు మాకు బ్యాక్ బోన్ అని ప్రగల్భాలు పలికి నేడు బీసీ సోదరుల నడ్డివిరచడానికి అని అన్నారు. పేరుకు ఉత్తుత్తి బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసే నామమాత్రంగా బీసీ సోదరులను చైర్మన్లుగా నియమించారని ఒక్కరూపాయి కూడా రుణాలు ఇప్పటి వరకు ఆయా కార్పొరేషన్లకు అందించలేదన్నారు. బీసీలకు సంక్షేమం అందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో బీసీ సోదరి సోదరులాంతా టీడీపీ జనసేలకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు తులసిరెడ్డి, రామచంద్రరావు, డాక్టర్ బాబన్, బీసీ నాయకులు నాగేశ్వర్ యాదవ్, రామకృష్ణ, గోవింద్ నాయుడు, మల్లికార్జున, బోయరామకృష్ణ, సురేష్, భూషన్న, అరుణ్‌కుమార్, బాలనాయుడు, శ్రీనివాస్ యాదవ్, సుధాకర్, తులసిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఎన్ఎండి ఫరూక్, తులసిరెడ్డి, తదితరులు

# వైయస్.షర్మిలకు ఆళ్లగడ్డలో ఘన స్వాగతం

**గజమాలతో స్వాగతం పలికిన నంద్యాల పార్లమెంట్ ఇంఛార్జీ లక్ష్మీ నరసింహ యాదవ్**


గజమాలతో షర్మిలకు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ శ్రేణులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు ఆళ్లగడ్డలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. సోమవారం కడప నుండి కర్నూలు ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్లమెంటరీ సమావేశానికి పాల్గొనేందుకు వెళ్తున్న వైఎస్ షర్మిలకు గజమాలతో నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ మరియు ఆళ్లగడ్డ కాంగ్రెస్ నాయకులు బరగొడ్ల హుస్సేన్ భాష, తదితరులు ఘన స్వాగతం పలికారు. సుమారు 600 మందికి పైగా కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ ఎస్సైలు వెంకట్ రెడ్డి, నాగీనాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సకల దేవతా సమూహమే గోమాత


బృందావన గోశాలకు నగదు అందజేస్తున్న అభిరుచి మధు


కశెట్టి కృష్ణమూర్తిని సన్మానిస్తున్న అభిరుచి మధు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గోమాతను పూజించడం వల్ల సకల దేవత లను పూజించినట్లేనని నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు అన్నారు. సోమవారం మధు బృందావన గోశాలను గోశాల వ్యవస్థాపకులు బసవరాజు కలిసి గోమాతల యోగక్షేమాలు తెలుసుకుని గోశాలకు అవసరమైన వనరుల కోసం గోశాల వ్యవస్థాపకులు బసవరాజుకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కశెట్టి చంద్రశేఖర్, లక్ష్మీరెడ్డి, ఉపేంద్రనాథ్‌రెడ్డి, సాయిరాం, సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్, బలరాం తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీజేపీ సీనియర్ నాయకులు కశెట్టి కృష్ణమూర్తి 75వ జన్మదినం పురస్కరించుకుని ఆయనను ఘనంగా సత్కరించారు.

## ఉత్తమ సేవా అవార్డు గ్రహిత ఏఈ.నాగరాజుకు సన్మానం


ఏఈ.నాగరాజును సన్మానించిన బీసి సంఘం నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** ఈ నెల 26వ తేది గణతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అప్పటి జిల్లా కలెక్టర్ మన జీర్‌జిలానీసమూన్, ఉన్నతాధికారుల చేతుల మీదుగా తాను చేసిన సామాజిక సేవలకు గాను ఉత్తమ సేవా అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఈ. నాగరాజును సోమవారం పట్టణంలోని ముక్తేశ్వరస్వామి ఆలయం నందు రాష్ట్ర నంద్యాల జిల్లా బీసి సంక్షేమ సంఘం అధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసి నాయకులు మల్లికార్జునస్వామి, ఎర్రగుంట్ల వెంకటరాముడు, మద్దిలేటి, తలారి విజయుడు, చిన్న నాగరాజుయాదవ్, మద్దయ్యనాయుడు, కుమ్మరి వెంకటేశ్వర్లు, దూదేకుల సిద్దలు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** పట్టణంలోని పాత రెవెన్యూ క్వాటర్స్ షాధిఖాన రోడ్డులో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నందు సోమవారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపుకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ క్యాంపు నందు సుమారు 80 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు వైద్యాధికారిణీ డాక్టర్ గ్రేస్ సెబాస్టియన్ తెలిపారు. ఈ క్యాంపు నందు శ్వాసకోశ, కీళ్ళనొప్పులు, జీర్ణకోశ, స్త్రీ సంబందిత, చర్మ మొదలకు వ్యాదులకు ప్రజలకు వైద్య పరీక్షలు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంపౌండర్ శ్రీనివాసులు, యోగా శిక్షకులు సోని, ప్రతాప్‌లు పాల్గొన్నారు.

## భూ కబ్జా చేసిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలి


పసురపాడులో స్థలాన్ని పరిశీలిస్తున్న ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్:** వైసీపీ నేతలు తమ పార్టీ అధికారంలో ఉందన్న ధీమాతో యథేచ్ఛగా భూ కబ్జాలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి టీడీపీ నంద్యాల ఇన్‌చార్జి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం పసురపాడు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన చెత్తసంపద సృష్టి కేంద్రాన్ని వైసీపీ నాయకులు రాత్రికి రాత్రి పడగొట్టడా నికి తీవ్రంగా ఖండించారు. పడగొట్టిన స్థలాన్ని జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌తో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ నాడు తెలుగుదేశం హయాంలో స్వచ్ఛభారత్ నిధుల కింద చెత్త సంపద సృష్టి కేంద్రం నిర్మిస్తే నేడు అదే కేంద్రాన్ని కబ్జా చేయడం దారుణమని వైసీపీ నాయకులు యథేచ్ఛగా ప్రభుత్వ స్థలాలను భూ ఆక్రమణ లకు పాల్పడుతున్నా చర్యలు తీసుకోకపోవడం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు. రెవె న్యూ ఇరిగేషన్, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, ఇలా ఏశాఖ పడితే ఆ శాఖలో ఖాళీగా కనిపించిన భూములు, స్థలాలను కబ్జా చేస్తున్న వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చంద్రబాబును కలిసిన కొంగనపాడు రైతులు


నారా చంద్రబాబునాయుడుకు వివరాలను వెల్లడిస్తున్న రైతులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండల పరిధిలోని కొంగనపాడు గ్రామానికి చెందిన మిరప రైతులు ఆదివారం పత్తికొండలో జరిగిన రా కదలిరా కార్యక్రమంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును పొణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆధ్వర్యంలో కలిశారు. గ్రామానికి చెందిన రైతుల మిరపపంటను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసిన విషయం తెలిసిందే. రైతులు తమ బాధను చంద్రబాబుకు విన్నవించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నష్టపరిహారం ఇస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కొట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, నంద్యాల పార్లమెంటు ఇన్‌చార్జి శివానందరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా విద్యార్థుల సమ్మేళనం


కలుసుకున్న పూర్వపు విద్యార్థులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండల పరిధిలోని ఉలిందకొండ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వపు విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1998-1999 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం జరిగింది. పాఠశాల హెచ్ఎం లీలావతి అధ్యక్షతన వహించారు. అప్పుడు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు చెట్లమల్లాపురం సర్పంచ్ భూపాల్‌రెడ్డి, బోయ చిన్న మద్దయ్య, వి.నరేష్‌ఆచారి, షేక్‌షఫి, షేక్‌మహబూబ్‌బాషా, గొల్లశేషయాదవ్, ఉప్పరి నాగయ్య, అనుముల శేఖర్, మేడం రమాకాంత్, శేషశైనారెడ్డి, భట్టు క్రిష్ణ, నిర్మల, రాధ, లక్ష్మిశ్రీ, నసీమూన్‌రరీష, భారతి, మాధవి, సుజాత, అరుణకుమారి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్యటన విజయవంతం

### – కృతజ్ఞతలు తెలిపిన ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం

**శిరువెళ్ల, మేజర్‌న్యూస్:** శిరువెళ్ల మండల కేంద్రంలోని శిరువెళ్ల మేజర్ పంచాయితి గ్రామంలో పలు కాలనీలలో సీసీ రహదారులు ప్రారంభించేందుకు వచ్చిన ప్రభుత్వ జలవనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి మరియు ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి పర్యటనను దిగ్విజయం చేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అధికారులకు, కార్యకర్తలకు శిరువెళ్ల మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

### జిల్లాస్థాయి చెస్ పోటీలలో

## గురురాజా పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**నంద్యాల పట్టణంలోని ఎన్‌జీఓ కాలనీ గురురాజ పాఠశాల విద్యార్థులు కడప జిల్లాలో జరిగిన చెస్ పోటీలలో అండర్-15లో చరణ్ ద్వితీయ స్థానం సాధించి నగదు, మెడల్స్, ప్రశంసా పత్రాలను కైవసం చేసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో చెస్ పోటీలలో విజేతలుగా నిలిచిన అజిత్ వర్మ, ఫణీంద్ర, రామసురేంద్ర, అశ్వసాకేత్‌రెడ్డి, జగదీష్, శ్రీనిధి క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ మెమెంటోలతో గురురాజ విద్యాసంస్థ డైరెక్టర్ పేక్కావలిరెడ్డి క్రీడాకారులను అభినందించారు. ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సుబ్బారావు పాల్గొన్నారు.

# 2009 వరద బాధితులకు పట్టాలు ఇవ్వండి

### ★ అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకోరా..!!
### ★ తహశీల్దారుకు వినతి..

**నందవరం, మేజర్‌న్యూస్ :** నందవరం మండలంలోని నాగలదిన్నె గ్రామంలో నకలు పట్టాల బాగోతం నుండి 2009 వరదబాదితులను కాపాడాలని నాగలదిన్నె గ్రామానికి చెందిన యువకులు సోమవారం తాశీల్దారు నిత్యానందరాజుకు వివరించారు.. 15 ఏళ్ల క్రితం తుంగభద్ర వరదల్లో నివాసాలు కోల్పోయిన నిరాసితులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు.. నకలు పట్టాలు నాడు అందించిన కారణంగా వాటిపై పేర్లు మార్చేసి అమ్ముకుంటున్నారని, ఇప్పటికైన వరదబాదితులకు నిజమైన పట్టాలు కార్యాలయం కాఫీతో కూడినవి అందించాలని కోరారు.. ఈసందర్భంగా వినతి పత్రం అందించారు.. ఇప్పటికే కొందరు వ్యక్తులు దౌర్జన్యాలతో పేదల స్థలాలను కబ్జా చేస్తున్నారని వివరించారు.. దీంతో ఆయనను కలిసిన బలిజకిషోర్, వడ్డెశ్రీనివాసులు, చాకలి రాముడులకు తగిన న్యాయం చేపడతామన్నారు.. బాదితులను ఆదుకుంటాం అని అక్రమాలకు పాల్పడిన వారిపై కేసులు వెయ్యడం జరుగుతుంద ని హామీ ఇచ్చారు . ఈ సమస్యపై మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్, విఆర్ఓ బృందంతో విచారించి బాదితులకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాగార్జున, భీమన్న, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన వినతులను త్వరితగతిన పరిష్కరించండి


వినతులు స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** స్పందన కార్యక్రమంలో ప్రజలు అందించిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ తెలిపారు. సోమవారం నగరంలోని మున్సిపల్ హాల్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ్‌నగర్, సంతోష్‌నగర్‌కు చెందిన ప్రజలు తమ కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని వెంటనే పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. సోమిశెట్టినగర్, లక్ష్మీనగర్‌కు చెందిన ప్రజలు కూడా డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని వినతులు అందించినట్లు తెలిపారు. ప్రజలు ఇచ్చిన వినతులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధితాధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శశికళ, ఎంహెచ్ఓ విశ్వేశ్వరరెడ్డి, మేనేజర్ చిన్నరాముడు పాల్గొన్నారు.

### కర్నూలు ఎంపీ టికెట్
## బత్తిన వెంకటరాముడుకు ఇవ్వాలి



**తుగ్గలి, మేజర్‌న్యూస్:** కర్నూలు పార్లమెంటు టీడీపీ టికెట్ మాజీ జడ్పీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడుకు ఇవ్వాలని టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు మాబాష కోరారు. సోమవారం చెన్నంపల్లి గ్రామంలో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు పార్లమెంటు పరిధిలో ఎక్కువగా బీసీలు ఉన్నారని, అలగే కురువ సామాజిక వర్గానికి చెందిన వారు కూడా ఎక్కువగా ఉన్నారన్నారు. కావునా కురువ సామాజిక వర్గానికి చెందిన బత్తిన వెంకటరాముడుకు ఎంపీ టికెట్ ఇస్తే విజయం సులభంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో బత్తిన వెంకటరాముడుకు చాలా మంచి పేరు ఉన్నదని వారు తెలిపారు. వైసీపీ బీసీలకు ఎంపీ టికెట్ కేటాయించడం వల్ల టీడీపీ కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన బత్తిన వెంకటరాముడుకు ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు.

## వీఆర్ఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి


కొత్తపల్లెలో ధర్నా చేస్తున్న వీఆర్ఏలు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను మరిచిపోయారని వెంటనే త్వరలో జరిగే క్యాబినెట్ సమావేశంలో చర్చించి వారి సమస్యలను పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ సహాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నగేష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని కొత్తపల్లిలో తహశీల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా వచ్చి స్థానిక బస్టాండు సెంటరులో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నగేష్, కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సాములు మాట్లాడుతూ వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలన్నారు. పే స్కేల్ వర్తింపజేసి నామినీలుగా పనిచేస్తున్న వారికి రెగ్యులర్ వీఆర్ఏలుగా గుర్తించాలన్నారు. 2018 నుంచి వేతనంతో కూడిన డీఏగా తక్షణమే పరిష్కరించి రికవరీ చేసిన డబ్బులను తిరిగి వీఆర్ఏ ఖాతాలకు జమ చే యాలన్నారు. వీఆర్ఏలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అనేక కార్యక్రమాల్లో బానిసలుగా వాడుకొని వెట్టిచాకిరి చేస్తున్నారని వీఆర్ఏలకు వీఆర్ఓలుగా ప్రమోషన్ ఇచ్చి రూ.26వేల వేతనం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఫిబ్రవరి నుంచి నిరవధిక సమ్మెకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి మియాసావ్, భూపాల్, సలాం, సవారయ్య, మద్దిలేటి, ముర్తుజా, అమ్మని, మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వీఆర్ఏలు పాల్గొన్నారు.

### భగవంతుని కృప, ప్రజల ఆశీస్సులతోనే
# నియోజకవర్గ అభివృద్ధి : ఆర్థికమంత్రి బుగ్గన


మాట్లాడుతున్న ఎంపీ పోచా

(మొదటిపేజీ తరువాయి)

నుండి సుమారు రూ. 351 కోట్లతో వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా బుగ్గనిపల్లె తాండ సమీపంలో సుమారు 8 ఎకరాల విస్తీర్ణంలో 42 ఎం ఎల్ డి నీటి శుద్ధి కేంద్రాన్ని ఎం పి పోచ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలతో కలిసి ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్థికమంత్రి బుగ్గన మాట్లాడుతూ డోన్ నియోజకవర్గం నీటి ఎద్దడితో వుండే కొండ ప్రాంతమని ,పూర్తిగా వర్షాభావ పరిస్థితులపై ఆధారపడే ప్రాంతమని అన్నారు. గత 40 ఏళ్లుగా నియోజకవర్గాన్ని కేంద్ర మంత్రులు, మంత్రులు పాలించినప్పటికి వారు చేయలేని అభివృద్ధి కేవలం ఐదు ఏళ్లలో ముఖ్యమంత్రి సహాయ సహకారాలతోనే మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేశామని అన్నారు. బేతంచెర్ల పట్టణానికి రెండు సార్లు సర్పంచ్ గా పనిచేసే సమయంలో తీవ్ర నీటి ఎద్దడి ఉండేదని,నీటి కొరతను చూసి పెళ్లి సంబంధాలు కూడా కుదిరేవికావని అన్నారు. సమావేశంలో నాటి పరిస్థితులు మహిళలు పిల్లలను తీసుకువచ్చి కాలనిలలో నీళ్లు రావడం లేదని చెప్పినప్పుడు ఏమి చేయాలో నిస్సహాయత గురించి మంత్రి బుగ్గన భావోద్వేగానికిలోనై కళ్లలో కన్నీటి సుడుల మధ్య ప్రసంగాన్ని కొనసాగించారు. భవిష్యత్ లో బేతం చెర్లకు నీటి ఎద్దడి లేకుండా చేయాలన్న నా ఏళ్ల నాటి కళ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమైందని పూర్తిగా ప్రజా విజయమని అన్నారు.త్వరలోనే నియోజకవర్గంలోని 45 వేల కుటుంబాలకు,3 లక్షల మందికి త్వరలోనే త్రాగునీటిని సరఫరా చేస్తామని, అన్నారు.మద్దిలేటిస్వామి క్షేత్రాన్ని రూ.50 కోట్ల రూపాయలతో జిల్లాలోనే ప్రముఖ క్షేమంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.నియోజక వర్గానికి సుమారు రూ. 2500 కోట్ల అభివృద్ధి పనులు చేశామని అందుకు ప్రతి ఫలంగా మనమందరం ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతతో వచ్చే ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేయాలని కోరారు.వైసీపీ పాలనలో కులమతాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన చేస్తున్నారని ప్రజలు గమనించాలని కోరారు. అంతకు ముందు



రూ.2.50 కోట్లతో కనుమక్రింది కొట్టాల గ్రామ సమీపంలో గల బిల్వ స్వర్గం గుహలను ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ,ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి ,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు ప్రారంభించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ఒక బూటకమని ప్రజలు నమ్మవద్దని కోరుతూ టిడిపి నాయకులు చేబుతున్న అసత్య ప్రచారాలపై తమదైన శైలిలో కౌంటర్లు ఇచ్చారు


మాట్లాడుతున్న బుగ్గన

.2014లో పొదుపు మహిళలకు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారని,రుణమాఫీ చేయకుండా 2019 ఎన్నికల ముందు పసుపు కుంకుమ ఎన్నికల గారడి చేయబోతే మహిళలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. డోన్ నియోజకవర్గ టిడిపి నాయకుడు ప్రతి రేషన్ కార్డుదారునికి తాము అధికారంలోకి వస్తే సెంటున్నార స్థలం ఇస్తామని చెబుతున్నారని నమ్మవద్దని ప్రజలను కోరారు.30 ఏళ్ల నా రాజకీయ జీవితంలో నాకు అండగా నిలబడిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా రుణపడి వున్నా, అదేవిధంగా వాటర్ గ్రిడ్ పథక నిర్మాణానికి కృషి చేసిన ఇంజనీర్లకు, కాంట్రాక్టర్లకు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి,చైర్మెన్ సి హెచ్ చలం రెడ్డి, వేర్ హౌస్ డైరెక్టర్ బాబురెడ్డి, శ్రీ మద్దిలేటిస్వామి ఆలయ చైర్మెన్ బి.సీతారామచంద్రుడు ,ఆయా గ్రామాల సర్పంచ్ లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### దేవస్థానం వైద్యశాలకు
## బయోకెమిస్ట్రీ అనలైజర్ మిషన్, పలు మందులు అందజేత



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** శ్రీశైల దేవస్థానం వైద్యశాలకు సికింద్రాబాద్ కు చెందిన రాణి కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ గల్లా గుండయ్య బయోకెమిస్ట్రీ అనలైజర్ మిషన్, పలు రకాల మందులను విరాళంగా సోమవారం అందజేశారు. కాగా బయోకెమిస్ట్రీ అనలైజర్ మిషన్ ద్వారా కిడ్నీ, షుగరు, కొలస్ట్రాల్, కామేర్లు, ఎలక్ట్రోలైట్స్, లివరకు సంబంధించి తదితర రక్త పరీక్షలు చేయవచ్చునని, వీటి విలువ సుమారు రూ.1,63,412లు ఉంటుందని దాతలు తెలిపారు. ఈ మేరకు వసతి విభాగం సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి.మోహన్, ప్రజా సంబంధాల అధికారి టి.శ్రీనివాసరావు వార్లకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న అపోలో డాక్టర్లు సూర్య, బాలాజీ శ్రవణ్, విశ్రాంత ల్యాబెక్నిషియన్ రాఘవేంద్రుడు, సంబంధిత గుమాస్తా కె.నాగేంద్ర, దేవస్థానం వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే భూమా



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. భూమా దంపతులకు ఆలయ రాజ గోపురం వద్ద దేవస్థానం అధికారులు ఆలయ మర్యా దలతో ఆహ్వానం పలికారు.ప్రత్యేక పూజల అనం తరం వేద పండితులు వేద ఆశీర్వచనలు వల్లించగా అధికారులు శేషవస్త్రం,లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

## ఎస్సీ, ఎస్టీ చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి : సీఐ



**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోడుమూరు సిఐ మన్సరుద్దీన్ పేర్కొన్నారు. కోడుమూరులోని స్నేహ వినాయక కళ్యాణ మండపంలో ఏపీ సిఐడి ఆధ్వర్యంలో సోమవారం ఎస్సీ ఎస్టీ చట్టాలపై ఒకరోజు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అట్టడుగున ఉన్న ఎస్సీ,ఎస్టీలకు భారత రాజ్యాంగంలో ప్రత్యేక చట్టాలు ఉన్నాయని వాటిపై ప్రతి ఒక్కరూ తెలుసుకొని న్యాయం పొందాలని తెలిపారు. సమాజంలో ఎస్సీ, ఎస్టీల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవంగా మెలగాలని సూచించారు. ఈ చట్టాలను దుర్వినియోగపడకుండా కాపాడుకోవాలని కోరారు. కోర్టులో ఈ చట్టాల ద్వారా శిక్షలు పడేలా సాక్షాలు చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ సిఐడి సిఐ దస్తగిరి, సిఐడి ఎస్ఐ శ్రీనివాసులు, కోడుమూరు ఎస్సై ఏపీ శ్రీనివాసులు,, ఏఎస్ఐ సురేంద్ర, కానిస్టేబుల్ లో పరమేశ్, సిపిఐ పార్టీ నాయకులు కృష్ణ, రాజు, ఏఐటిసి నాయకులు మద్దూరు చిన్న రాముడు ఆట యూనియన్ నాయకులు మధు, సిపిఎం పార్టీ నాయకులు వీరన్న, గఫూర్మియా, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## దోమలను నివారించకపోతే దిగ్బంధం చేస్తాం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలో దోమల నివారణ చేపట్టకపోతే నగర పాలక సంస్థను దిగ్బంధనం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు నిర్మల మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సీపీఎం నగర కమిటీల ఆధ్వర్యంలో దోమల నివారణ చేపట్టిన కోరుతూ సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఎంతసేపటికి అధికారులు బయటకు రాకపోవంతో ప్రజలు లోపలి గేటు వరకు వెళ్లి కమిషనర్ బయటకు రావాలని పెద్ద ఎత్తు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో దోమలు స్వైరవిహారం చేస్తుంటే అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రజల గోడు అసలు పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం కమిషనర్ భార్గవతేజకు వినతిపత్రం అందజేశారు.

# తెలుగుదేశం పార్టీని జిల్లాలో బలోపేతం చేయండి

### కోట్ల దంపతులకు సూచించిన చంద్రబాబు



చంద్రబాబుతో కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీని జిల్లాలో బలోపేతం చేయాలని మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, సుజాతమ్మ దంపతులకు తెదేపా అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సోమవారం పత్తికొండలో ఉదయం చంద్రబాబును కలిసి జిల్లా సమస్యలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే గుండ్రేవుల, వేదావతి, నగరడోన జలాశయాలు పూర్తి చేయాలని



చంద్రబాబును సన్మానిస్తున్న కోట్ల దంపతులు, తేదేపా నాయకులు

కోరారు. అలాగే జిల్లాలో విద్య,వైద్య రంగం చాలా వెనుకబడి ఉందని పలు ప్రభుత్వ కాలేజీలకు సొంత భవనాలు లేవని,రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఆలూరులో జింకల పార్కు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ఎల్ ఎల్ సి కెనాల్ ను ఆధునీకరించాలని తాగునీటి అవసరాల కోసం మరో సమ్మర్ స్టోరేజ్ రిజర్వాయర్ నిర్మించాలని వారు కోరారు. చంద్రబాబు స్పందించి వచ్చే ఎన్నికల్లో జిల్లాలో అన్ని సీట్ల ను తెదేపా దక్కించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### సహకార పరపతి సంఘం ద్వారా
# రైతులకు బంగారు రుణాలు ఇవ్వడానికి కృషి

★ కేడిసిసి బ్యాంక్ ఛైర్మెన్ ఎస్‌వి విజయమనోహరి



శ్రీరామ్‌నగర్ క్యాంఫ్‌లో నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఛైర్మన్ ఎస్‌వి విజయమనోహరి

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు బంగారు రుణాలు ఇవ్వడానికి కృషి చేస్తామని కేడిసిసి బ్యాంక్ ఛైర్మన్ ఎస్‌వి విజయమనోహరి అన్నారు.సోమవారం హొళగుంద మేజర్ గ్రామంలోని శ్రీరామ్‌నగర్ క్యాంఫ్‌లో నూతనంగా నిర్మించిన సహకార పరపతి సంఘం కార్యాలయాన్ని ఆమే ముఖ్య అతిధిగా హజరై రిబన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం సంఘం మండల ఛైర్మన్ వందవాగలి మల్లికార్జున అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ సంఘానికి ఏసి గోడౌన్‌ను నిర్మించడానికి కృషి చేస్తానన్నారు.రైతులు తీసుకున్న రుణాలను సకాలంగా చెల్లించాలన్నారు.రైతులకు ఉపయోగపడేలా భవనాన్ని నిర్మించడం జరిగిందని వినియోగించుకోవాలన్నారు.అనంతరం ప్రధాన మంత్రి జనౌషిది కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పరపతి సంఘం తరుపున ఆమేకు శాలువను కప్పి పూలమాలలను వేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యాక్రమంలో కేడిసిసి బ్యాంక్ సిఈఒ కర్నూల్ రామాంజనేయులు,ఆలూరు మేనేజర్ రవిప్రకాష్,సంఘం డైరెక్టర్ సహరాబాను,లక్ష్మి,సిఈఒ నీలకంఠ,జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బోజ్జమ్మ, పంపాపతి, ఈసా, బసవ, వైసీపీ నాయకులు మల్లికార్జున, ఎంపిటిసి మల్లికార్జున, దరగప్ప, శేషప్ప, దోడ్డసప్ప, లక్ష్మికాంత్, మల్లయ్య, రైతులు పాల్గోన్నారు.

# 1న జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం

### – రాజకీయంగా ఆర్యవైశ్యులు ఎదగాలి



మాట్లాడుతున్న భవనాశి నాగమహేశ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్యులు రాజకీయంతో పాటు అన్ని రంగాలలో ఎదగాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భవనాశి నాగమహేశ్ పిలుపునిచ్చారు. సోమవారం అమ్మవారిశాలలోని గీతామందిర్‌లో కార్యదర్శి కాల్వ శేఖర్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1న నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్నరామ సత్యనారాయణ, ఏపీ మహాసభ గౌరవాధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేశ్ పాల్గొంటారని తెలిపారు. నూతన జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం పట్టణంలోని సౌజన్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని అన్నారు. ఎన్నికల్లో ఆర్యవైశ్యులు అందరూ తమకు నచ్చిన నాయకులకు ఓటు వేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మామిళ్ళ నాగరాజు, అడ్డగాళ్ళ మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ఒత్తిళ్లతో ఎస్సై ఆకస్మిక బదిలీ

### నిజాయితీకి బదిలీ బహుమానమా

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** నేరసామ్రాజ్యానికి ఆయనంటే హడల్. అసాంఘిక కార్యక్రమాలపై, అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపాడు. ఎవరి మాటా వినడు. న్యాయం కోసమే పయనిస్తాడు. రూల్స్ అతిక్రమిస్తే రూలర్ గా మారతాడు. రాజకీయ పలుకుబడి పేరుతో పెత్తనం చెలయించాలని చూస్తే పల్లు రాలగొడతాడు. అక్రమ సంపాదనకు ఆమడ దూరం. నిజాయితీకి నిలువుటద్దం. సాదా సీదా జీవితానికి ఈయనే సాక్ష్యం. ఇటువంటి అధికారికి 8 నెలలకే బదిలీ బహుమానంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి ఆ బదిలీ అధికారి ఎవరో కాదు కోడుమూరు ఎస్సై ఎపి శ్రీనివాసులు.

కోడుమూరులో ఎస్సైగా పనిచేసిన శ్రీనివాసులు దేవనకొండ నుంచి కోడుమూరు మండలానికి బదిలీపై 8 నెలల క్రితం వచ్చారు. ఫ్యాక్షన్ మండల మైనటువంటి దేవనకొండ మండలంలోని ప్రజలను చైతన్యపరిచి ఫ్యాక్షన్ రూపుమాపాడు. నిజాయితీగా పనిచేసిన ఆయన కోడుమూరు పోలీస్ స్టేషన్ లో దళారీ వ్యవస్థను తరిమేసి నేరుగా ప్రజలకే న్యాయం చేసే విధంగా పనిచేశాడు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మొపాడు. లా అండ్ ఆర్డర్ ఏ కాకుండా ఆ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న సామాజిక కార్యక్రమాలతో పాటు తన సొంత నిధులతో రోడ్ల విస్తరణ చేపట్టి ప్రజల హృదయాలను దోచుకున్న గొప్ప పోలీస్ అధికారి అని



చెప్పవచ్చు. ముక్కుసూటిగా అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా పనిచేసుకుంటూ పోవడంతో ఇది మింగుడు పడని రాజకీయ నాయకులు ఆ పోలీస్ అధికారికి 8 నెలలకే బదిలీ బహుమానం అందజేశారు. కోడుమూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉండడంతో పాత బస్టాండ్ ప్రాంతంలోని రోడ్ల విస్తరణ చేపట్టి ట్రాఫిక్ సమస్యను తీర్చారు. నిజాయితీగా పనిచేసే సాదాసీదా జీవితం గడిపే ఎస్ఐ శ్రీనివాసులు ప్రతిరోజు డ్యూటీ ముగిసిన అనంతరం సాధారణ వ్యక్తిలా బస్సులో ప్రయాణం చేయడాన్ని బట్టే ఆయన నిజాయితీకి నిలువుటద్దంగా చెప్పవచ్చు. తాగుబోతులు వీరంగం సృష్టించిన మట్కా గుట్కా బెట్టింగ్ పేకాట వంటి వాటిపై ప్రత్యేకమైన నిఘాఉంచి కట్టడి చేశారు. రాజకీయ పలుకుబడితో స్టేషన్ మెట్లుఎక్కే చోటామోటా నాయకులను స్టేషన్లో ప్రమేయం లేకుండా చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల హృదయాలను దోచుకున్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మూడు సంవత్సరాల పాటు కొనసాగిన అధికార్లను ఎన్నికల కమీషన్ ఆదేశాలమేరకు బదిలీ చేయడం సర్వసాధారణం. అయితే ఎస్ఐ శ్రీనివాసులు నిజాయితీగా పని చేసిన 8 మాసాలకే బదిలీలో ఆంతర్యం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలాంటి నిజాయితీగల అధికారి ఎన్నికల సమయంలో ఇక్కడ ఉంటే అధికార పార్టీ నేతల ఆటలు సాగవని ముందస్తు ప్రణాళిక పరంగానే ఎస్సై బదిలీ జరిగిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇటువంటి అధికారిని 8 నెలలకే బదిలీపై చేయడంలో రాజకీయ నేతల హస్తం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏదిఏమైనా ఎస్ఐ శ్రీనివాసులు పదవీకాలం పూర్తిగా వినియోగించుకోలేకపోయినందుకు మండల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.

సూర్య
మంగళవారం 30 జనవరి 2024

# పర్యాటక కేంద్రంగా ప్యాపిలి మండలానికి గుర్తింపు తెస్తా..

**వాల్మీకి గుహాలను ప్రతి ఒక్కరు సందర్శించాలి**
**వాల్మీకి గుహలు ప్రారంభం.. మంత్రి బుగ్గన**



వాల్మీకి గుహాలను ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్సీ, జడ్పి చైర్మన్, ఎంపిలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌ః** అభివృద్ధికి ఎంతో వెనుకబడిన నియోజకవర్గం లోనే అతిపెద్ద మండలమైన ప్యాపిలి మండలాన్ని పర్యాటకరంగంగానే కాకుండా అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని, నేడు ప్యాపిలి మండలం అభివృద్ధిలో దూసుకుపోతుందని, మండల ప్రజలు మునుపెన్నడూ చూడని అభివృద్ధి పథంలో ప్యాపిలి మండలం దూసుకెళ్తుందని, ఇంతటి అభివృద్ధి మండల ప్రజలు నాపై ఉంచిన నమ్మకమేనని ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బోయవాండ్లపల్లె గ్రామ శివార్లలో సహజసిద్ధంగా వెలసిన వాల్మీకి గుహలను ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, జడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన వాల్మీకి గుహలను రూ.3కోట్లతో ప్రతి ఒక్కరు సందర్శించే విధంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అతిప్రాచీన చరిత్ర కలిగి రామయణంతో ముడిపడి ఉండటం ఈ గుహలకు అత్యంత ప్రాధాన్యత చేకూరిందన్నారు. రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి ఈ గుహలలో తపస్సు చేసినట్లు స్థానికులు చెప్పుకుంటుంటారన్నారు. అనంతరం వందల ఏళ్ళనాటి నుండి ఈ గుహలు ఉన్నప్పటికి బయటి ప్రపంచానికి తెలిసేలా తీర్చిదిద్దిన మంత్రి బుగ్గన చొరవను బోయవాండ్లపల్లె గ్రామస్తులు ప్రశంసించారు. అలాగే బోయవాండ్లపల్లె గ్రామానికి చెందిన 53 మందికి 108 ఎకరాల వ్యవసాయ భూమికి సంబందించిన హక్కు పత్రాలను మంత్రి బుగ్గన పంపిణీ చేశారు. అంతకుముందు మండలంలోని రాచవాండ్లపల్లె గ్రామం వరకు రూ.1093 కోట్లతో నిర్మించిన రహదారిని మంత్రి బుగ్గన ప్రారంభించారు. అలాగే రాయలచెరువు రోడ్డు నుండి పెద్దపాయి వరకు రూ.44 లక్షలతో నిర్మించిన తారురోడ్డును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పాదయాత్ర చేస్తూ పెద్దపాయికి చేరి అక్కడ పైలాన్‌ను ఆవిష్కరించారు. అదేవిధంగా ప్యాపిలి మండలంలో రూ.6కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి మీట్‌కార్పోరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు, జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బోరెడ్డి రామచంద్రారెడ్డి, ఏపిఐఐసి డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, మండల వైకాపా అధ్యక్షులు బోరా మల్లికార్జునరెడ్డి, వైకాపా మండల కన్వీనర్ పోతుదొడ్డి కృష్ణమూర్తి, ఎంపిడిఓ ఫజుల్‌రహిమాన్, అధికారులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించండి

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** స్పందన అర్జీలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాంస్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను ఆమె జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు నాణ్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవడంతో పాటు అర్జీదారుడికి తప్పనిసరిగా ఎండార్స్మెంట్‌ఇచ్చి అర్జీదారుడికి అందేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సంబంధించి పోలింగ్ పర్సనల్ మేనేజ్మెంట్‌కు సంబంధించి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఉద్యోగుల వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. అన్ని శాఖల డిడిఓలు వారికి కేటాయించిన స్లాట్ సమయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ కు వచ్చి సంబంధిత శాఖ ఉద్యోగుల వివరాలను నమోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు ఖజానా శాఖ డిడి, జిల్లా ఉపాధి కల్పనాధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె.మధుసూదన్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, నాగప్రసన్న లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో స్పందన అర్జీలను పరిశీలిస్తున్న కలెక్టర్

# దామోదరం సంజీవయ్య వారసునికి అవమానం

**కర్నూలు క్రైమ్/ మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** మాజీ ముఖ్యమంత్రి, దామోదరం సంజీవయ్య వారసుడు దామోదరం రాధాక్రిష్ణకు వై.ఎస్.షర్మిల పర్యటనలో తీవ్ర అవమానం జరిగింది. జిల్లాలో మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి క్రియాశీలకంగా పనిచేస్తున్న కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న రాధాక్రిష్ణను విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో కనీసం వేదిక పైకి ఆహ్వానించకపోవడంతో సమావేశం నుంచి ఆవేదనతో బయటకు వెళ్లిపోయారు. దీనిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత నాయకులు మాట్లాడుతూ చోటా, మోటా నాయకులకు ఇచ్చిన ప్రాధాన్యత దామోదరం రాధాక్రిష్ణకు ఇవ్వడం శోచనీయమన్నారు.

**పలువురు కాంగ్రెస్‌లో చేరిక :** కాంగ్రెస్ పార్టీ ఉమ్మడిజిల్లాల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో వై.ఎస్.షర్మిల ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నగరానికి చెందిన గాయత్రి హాస్పిటల్ ఎండీ డాక్టర్ జిలానిబాష, వైసీపీ నాయకులు ఖాజా, జాకీర్‌హుసేన్‌తోపాటు పలువురు కాంగ్రెస్‌పార్టీ తీర్థంపుచ్చుకున్నారు. వైఎస్.షర్మిలపార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

**స్వల్ప తోపులాట :** కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాల నుంచి నాయకులు భారీ ఎత్తున కార్యకర్తల సమీకరణ చేయడంతో ఫంక్షన్ హాల్ నిండి కార్యకర్తలు బయట ఉండి పోయారు. షర్మిలతో కరచలనం చేసేందుకు, ఆమెను చూసేందుకు కార్యకర్తలు, అభిమానులు వేదికపైకి దూసుకపోవడంతో స్వల్ప తోపులాట జరిగింది. ప్రసంగానికి ముందే కార్యకర్తలకు సర్దిచెప్పి కూర్చొబెట్టడానికి షర్మిల విశ్వప్రయత్నం చేయడం గమనార్హం.

# పోలింగ్ స్టేషన్‌లలో కనీస వసతుల కల్పన పూర్తి కావాలి



జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్ లలో కనీస వసతుల కల్పనను సోమవారంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు.సోమవారం తుది ఓటర్ల జాబితాకు సంబంధించి వ్యతిరేక వార్తలు, పోలింగ్ స్టేషన్‌లలో మౌలిక వసతుల కల్పన, రాయలసీమ యూనివర్సిటీ లో స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్ ల ఏర్పాటు, ఇళ్ళ పట్టాల లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ అంశాలపై కలెక్టర్ ఈ ఆర్ ఓ లు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎస్ ఈ లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి తుది ఓటర్ల జాబితా పై పత్రికల్లో వచ్చిన ప్రతి వ్యతిరేక వార్తను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు పంపాలని ఈఆర్ఓ లను ఆదేశించారు. ఈ వార్తల్లో వాస్తవాలు ఉంటే సంబంధించిన ఫార్మ్స్ తీసుకుని వాటిని సరిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాస్తవాలు లేకపోతే రిజాయిండర్ పంపాలని సూచించారు. అలాగే బల్క్ గా ఫార్మ్స్‌ను తప్పుడు డాక్యుమెంట్ల తో దరఖాస్తు చేస్తే ఎఫ్ ఐ ఆర్ ఫైల్ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈనెల 23 వ తేదీ నుంచి ఈ రోజు వరకు ఎన్ని వ్యతిరేక వార్తలు వచ్చాయి, ఎన్నింటికి నివేదికలు పంపారు. ఏమి చర్యలు తీసుకున్నారు. అన్న విషయాలతో పాటు, పోలింగ్ స్టేషన్ లలో వసతుల కల్పన, ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్ అంశాలపై కలెక్టర్ ఈఆర్ఓలు, తహశీల్దార్లు, వివిధ శాఖల ఎస్ఈలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని 2186 పోలింగ్ స్టేషన్ లలో కనీస సౌకర్యాలుగా గుర్తించబడిన విద్యుత్, తాగునీరు, ఫర్నిచర్, ర్యాంప్, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ర్యాంప్, టాయిలెట్స్ పనులు ఇప్పటికీ మొదలు కాకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలను హెచ్చరించారు. రాయలసీమ యూనివర్సిటీ లో అన్ని స్ట్రాంగ్ రూంలకు కొంత మేరకు గోడలు పగులగొట్టి, ప్లాస్టరింగ్ చేయాల్సి ఉందని, అలాగే కౌంటింగ్ హాల్‌లకుబారికేడ్స్ చేయాల్సి ఉందని, ఈ పనులు మొదలు పెట్టాలని కలెక్టర్ సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్ మంగళవారం నుంచి మొదలు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంతమంది లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్న సమాచారాన్ని ఈరోజు సాయంత్రం లోపు తనకు అందజేయాలని ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, ఆర్డిఓ లు, ఈఆర్వోలు, తహసిల్దార్లు, పంచాయతీరాజ్ ఎస్ ఈ,ఆర్డబ్ల్యూఎస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు డిఐజి బదిలీ

**నూతన డిఐజిగా బాధ్యతలు స్వీకరించనున్న సి.విజయరావు**

**కర్నూలు క్రైం మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగా రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఐపిఎస్‌ల బదిలీలు నిర్వహించారు. ఈ బదిలీల్లో భాగంగా కర్నూలు రేంజ్ డిఐజిగా పని చేస్తున్న సెంథిల్ కుమార్‌ను రాష్ట్ర డిజిపి ఏపి ఆక్టోపస్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో కాకినాడ ఏపిఎస్‌పి టర్డ్ బెటాలిన్‌లో డిఐజిగా పని చేస్తున్న సి.విజయరావును కర్నూలు రేంజ్ డిఐజిగా ఉత్తర్వులు జారీ చేశారు.



డిఐజిగా సి.విజయరావు

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** స్పందన కార్యక్రమంలో ప్రజలు అందించిన ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ అన్నారు. సోమవారం నగరంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతా లనుంచి స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో ఎస్పీ మాట్లాడారు. స్పందన కార్యక్రమానికి 66ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని..!**

- రాజమండ్రి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని తిరిగి ఇవ్వడం లేదని కర్నూలుకు చెందిన విష్ణు ఫిర్యాదు చేశారు.
- ఆస్తి కోసం నా కుమారుడు చంపుతానని బెదిరిస్తున్నాడని రక్షణ కల్పించాలని హోళగుంద మండలం హెబ్బటం గ్రామానికి చెందిన ఈశ్వరప్ప ఫిర్యాదు చేశారు.
- మా భూమిని దౌర్జన్యంగా ఆక్రమించి సర్వేయర్‌ను కొలతలు చేయనీకుండా శ్రీనివాసులు, లక్ష్మినారాయణలు అడ్డుపడుతున్నారని ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామానికి చెందిన వెంకటస్వామి ఫిర్యాదు చేశారు.
- కడప జిల్లాకు చెందిన మంజునాథరెడ్డి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని నకిలీ ఉద్యోగాలు ఇప్పించి మోసం చేశాడని నాగలాపురం గ్రామానికి చెందిన ఉపేంద్ర, కర్నూలుకు చెందిన విష్ణుచరణ్‌లు ఫిర్యాదు చేశారు. ఈ స్పందన కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, సీఐలు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మతి భ్రమించింది

**మా కుటుంబంపై చంద్రబాబు లేనిపోని ఆరోపణలు చేయడం తగదు**
**జగనన్న ప్రతి పేదోడికి సంక్షేమ పథకాలను అందించారు**
**ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** నిత్యం ప్రజల్లో ఉంటున్న తమ కుటుంబంపై వాస్తవాలు తెలుసుకోకుండా చంద్రబాబునాయుడు మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి విమర్శించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన స్థానిక కల్లుబావి, శంకర్ నగర్ లలో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. అందులో కొన్ని అధికారులతో మాట్లాడి ఎక్కడిక్కడే పరిష్కరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఆదివారం పత్తికొండలో తమ కుటుంబంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. ఆదోనిలో క్రికెట్ బెట్టింగ్, రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో వాటాలు, మట్కా, పేకాట ఎక్కడ జరుగుతున్నాయో చూపించాలన్నారు. భూకబ్జాలు ఎక్కడ? ఎవరు చేశారో దమ్ముంటే చంద్రబాబు నిరూపించాలని సాయిప్రసాద్ రెడ్డి సవాల్ విసిరారు. ఏదో నోరు ఉంది కదా అని, ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం సరికాదన్నారు. రెండు ఎకరాలు నుంచి ఇప్పుడు అడ్డదారుల్లో నీవు ఎంత సంపాదించావో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. స్కిల్ డెవలప్మెంట్ అవినీతి కేసులో నిండా కూరుకుపోయి 53 రోజులు జైలులో ఉండొచ్చిన చంద్రబాబు కూడా తమ కుటుంబం గురించి, అవినీతి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో టిడిపి పాలన అంతా అవినీతిమయమని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడా అవినీతికి తావులేకుండా పేదలకు నేరుగా సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. అలాంటి ప్రభుత్వంపై ఓర్వలేక చంద్రబాబు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. ఇకనైనా వాస్తవాలు తెలుసుకుని చంద్రబాబు తన వయసుకు తగ్గట్టు హుందాగా మాట్లాడాలని హితవు పలికారు. లేకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి, వైయస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు దేవా, మున్సిపల్ చైర్ పర్సన్ శాంత, వార్డు ఇంచార్జ్ మాధవరెడ్డి వీరభద్రరెడ్డి, స్టేట్ డైరెక్టర్లు రేణుక, మంజుల, మున్సిపల్ వైస్ చైర్మన్ నర్సింహులు, కౌన్సిలర్లు రాజేశ్వరరెడ్డి, చంద్రశేఖర్ స్వామి, చంద్రకాంత్ రెడ్డి, రవిరెడ్డి పాల్గొన్నారు.



స్థానికులతో ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి